www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శనివారం 28, సెప్టెంబర్ 2024 | పేజీలు: 04



# పేదల కోసం.. పెద్ద వార్తలు రాయాలి..

- దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆఫ్ కాస్ట్ కుల నిర్మూలన అనే పుస్తకమే దళిత జర్నలిస్టులకు మార్గదర్శకత్వం: పాశం యాదగిరి
- దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తగ్గేదెలే: ఫోరం అధ్యక్షుడు కాశపోవు జాను

2 లో..





# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి మరువలేనిది

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్) -సెప్టెంబర్ 27:

**పద్మశాలి ముద్దుబిడ్డ, ప్రముఖ** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రకంలో మండల పద్మశాలి సంఘం,బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న బాపూజీ విగ్రహానికి ఝాన్సీ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, విగ్రహ కమిటీ కన్వీనర్ గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్షులు కోట మిగతా 2లో..

# సదాశివపేట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడిగా కొత్తకొండ శ్రీకాంత్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-సెప్టెంబర్ 27:

**సదాశివపేట బిఆర్ఎస్ పట్టణ** యువత నూతన అధ్యక్షుడిగా కొత్తకొండ శ్రీకాంత్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని సదాశివపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో చింతా ప్రభాకర్ శుక్రవారం అందజేశారు. ఈ సదర్భంగా నూతనంగా నియమితులైన మిగతా 2లో..



# పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే పోషణ అభియాన్

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2 లో



నేటి ఫోకస్ న్యూస్
శనివారం 28, సెప్టెంబర్ 2024

# కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిది





(మొదటిపేజీ తరువాయి..)

వెంకటేశ్వర్లు, పోపా జిల్లా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమాలను చవిచూసిన మహానీయుడని,తెలంగాణ విమోచన కోసం నిజాం నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని పోరాడిన మహానీయుడని, బహు జనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిశ్చయంతో ఉందని,చేనేత రంగానికి భూతం ఇచ్చే విధంగా పాలకుర్తి నియోజకవర్గంలో టిక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఒక పద్మశాలీల నాయకుడే కాదని బహుజన నాయకుడని ఆయనను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.బుధారపు శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ ఒక గొప్ప మహనీయుడని,గొప్ప చరిత్ర కలిగిన ఉద్యమ నేత అని అన్నారు. బాపూజీ జీవిత చరిత్రని పాఠ్యాంశంగా చేర్పించాలని, తొర్రూరు మండల కేంద్రంలో పద్మశాలీలకు కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు చేయాలని, పద్మాశాలి కులస్థులకు ఆర్థిక భరోస కలి పించే విధంగా సంక్షేమ ఫథాకాలు తీసుకు రావాలని,చేనేత రంగం కుం టుపడకుండా చేనేతబసహకార సంఘాల పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సి లర్లు భూసాని రాము,నర్కుటి గజానంద్, ఎన్నమనేని శ్రీనివాస్,కర్నె నాగరాజు, ధరావత్ జైసింగ్, దళితరత్న గుండాల నర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కందగట్ల సోమశేఖర్,జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య, చిట్యాల శంకర్, కూరపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్,పట్టణ పద్మశాలి నాయకులు రేగొండ వెంకటేశ్వర్లు,వనం మో హన్, వెలిగేటి నాగేందర్,పోపా మండల నాయకులు కొండ్లె యాకన్న,తుమ్మ నాగేశ్వర్, జంజిరాల రవీందర్, యవజన సంఘం నాయకులు కూరపాటి జగన్, కొండ్లె ఉమేష్, మార్గం హరిప్రసాద్, ఎన్నం వెంకట్, కొండ్లె పుర్ణచందర్, మోతె విక్రమ్, మహిళా సంఘం నాయ కులు చిదిరాల ఉమ, మోతె మమత, రేగొండ అంజలి, పద్మాశాలి నాయకులు బూర పరమేష్,పెండెం ఉప్పలయ్య, బత్తుల జనార్ధన్, ఎనగందుల సంతోష్,ఆడెపు స్వామి, సంజీవ, దుస్స వీరన్న, గౌరి శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి, చెన్న సతీష్, గుండా సురేష్, చిలుకమారి భాస్కర్, కొండ్లె పారిజాతం, చంద్రశేఖర్, కళ్యాణపు రాజు తదితరులు పాల్గొన్నారు.



## సదాశివపేట బిఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షుడిగా కొత్తకొండ శ్రీకాంత్

(మొదటిపేజీ తరువాయి..)

కొత్తకొండ శ్రీకాంత్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తకొండ శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ యువత అధ్యక్షుడిగా ఎన్నుకునదుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు తన వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చర్మ చింతా గోపాల్,యాదుల్ కామిల్,కాజా మహేందర్ రెడ్డి, ఆవుసలి సంగప్ప, జైన్ ప్రదీప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల కోసం పెద్ద వార్తలు రాయాలి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 27:**

పేదల కోసం పెద్ద వార్తలు రాసి వెన్నుదన్నుగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్ర చైతన్య సభ సమావేశాలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రతి జర్నలిస్టు ఆత్మస్థైర్యంతో పని చేస్తూ.. దళితుల సమస్యలపై తమ కళాలను ఎక్కుపెట్టాలని సూచించారు. దళిత జర్నలిస్టులపై తీవ్రమైన వివక్ష కొనసాగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన చైతన్యంతో ముందుకు సాగుతూ.. అనునిత్యం అన్యాయాలను ప్రశ్నిస్తూ తమ కాలాన్ని గలాన్ని ఎక్కుపెట్టాలని ఈ సందర్భంగా సూచించారు. దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికీ దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ లతోపాటు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు అందలేదని ఆయన అన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. వార్తల్లో చూడా ల్సింది వాస్తవమని కులం కాదని కులవివక్షతను నిరంతరం నిర్మూలించేందుకు పోరాడాలని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆఫ్ కాస్ట్ కుల నిర్మూలన అనే పుస్తకమే దళిత జర్నలిస్టులకు మార్గదర్శకత్వం కావాలని ఆయన ఆకాంక్షించారు. దళిత జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్... దళిత జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తగ్గేదేలే అని తెలిపారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కళాకారుల ఆటపాటలను ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులకు శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేత కోరల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, మహంకాళి తరుణ్, సీనియర్ జర్నలిస్టు రఘుపతి, ప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షుడు ఈ.ఆర్ బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివకుమార్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, కార్యదర్శి సాగర్, సహాయ కార్యదర్శి రాయుడు తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున దళిత జర్నలిస్టులు తరలివచ్చి సభను విజయవంతం చేశారు.




## పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే

# పోషణ అభియాన్



**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ సెప్టెంబర్ 27**

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బల్మూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే పోషణ అభియాన్ కార్యక్రమం నీ సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని, పౌష్టికార లోపంతో గర్భిణీలు చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారు ఈ సమస్యను తొలగించేందుకు సిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది .ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐసిడిఎస్ పథకం అంగన్వాడి ద్వారా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తుంది ..గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు ఆహ్వానం అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖ తోపాటు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బల్మూర్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ మాసంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు బలమూరు పి ఓ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.







## విలువైన భూములు రియల్ వ్యాపారుల చేతిలో కబ్జా..

- కబ్జాకు గురౌతున్న చెరువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి!
- దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్!

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 27:**

హైడ్రాను నాగర్ కర్నూల్ జిల్లాలో ఆక్రమానికి గురౌతున్న చెరువులను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ని దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులో హైడ్రాను పక్కాగా అమలు చేస్తూ కబ్జాలకు గురైన చెరువులను మళ్లీ తిరిగి ప్రభుత్వం సొంతం చేసుకోవడం పట్ల పలువురులు హర్షం వ్యక్తం చేస్తున్నర న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు దళిత పొలిటికల్ జేఏసీ తరఫున స్వాగతం పలుకుతున్నామని అర్హులైన పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా దిశ కమిటీ ఏర్పాటు చేయడం కమిటీకి ఎంపీ మల్లు రవి అధ్యక్షతన జరగడం ఆనందంగా ఉందన్నారు. అన్నారు ప్రతి పేదవాడికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కొంతమంది చేతిలో కబ్జాకు గురైన చెరువులను మళ్లీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు హైడ్రాను అన్ని వర్గాల ప్రజలు స్వాగతించేందుకు త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## నూతన విద్యాధికారిగా బుచ్చిబాబు బాధ్యతలు

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ సెప్టెంబర్ 27:**

పదర మండలం నూతన విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల జిహెచ్ఎంగా అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం నూతన మండల విద్యాధికారి బుచ్చి బాబుకు జెడ్పిహెచ్ఎస్ వంకేశ్వరం జిహెచ్ఎం రామ్ రెడ్డి, ఎంపీడీవో సూపరింటెండెంట్ నిరంజన్, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎమ్ ప్రణయమ్మ ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాల హెచ్ ఎమ్ లు,ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి బృందం కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఆకాశ వీధిలో వంతెన రహదారి!

- నల్లమల్లలు 55 కిలోమీటర్ల వంతెనకు ఏర్పాట్లు?
- నల్లమల్లకు మరింత ఆకర్షనీయం..
- మన్ననూర్ నుండి పాతాళ గంగ వరకు రాష్ట్రంలోనే అతిపెద్ద వంతెనకు గ్రీన్ సిగ్నల్?
- రూ.7000 కోట్ల తో కేంద్రానికి నివేదిక

**అచ్చంపేట నియోజకవర్గం, ఆర్.భరత్ (నేటి ఫోకస్ న్యూస్) సెప్టెంబర్ 27:**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నల్లమల్ల అటవీ ప్రాంతం లో ప్రయాణించే వాహనాలు ఇకమీదట ఆకాశ వీధిలో ప్రయాణించే విధంగా రాష్ట్రంలోని అతి పొడవైన వంతెన ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరగడం పట్ల వాహన దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదు నుండి శ్రీశైల మల్లన్నను చేరుకోవాలంటే ప్రయాణికులు, వాహనదారులు అపాసోపలు పడే దుస్థితి ఉండేది. ఇకముందు శ్రీశైలం మల్లన్న దర్శనానికి శరవేగంగా వెళ్లి దర్శనం చేసుకునే విధంగా భక్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా భారీ వంతెన మార్గానికి సన్నద్ధం అవుతుంది... మన్ననూర్ గ్రామంలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర రాత్రి వేళలు వాహనాలను నిలిపివేసి ప్రయాణికులకు చాలా నరకంగా కనిపించేది. ఈ భారీ వంతెన పడడం పట్ల నల్లమల్ల అందాలను తిలకించుకుంటూ నేరుగా శ్రీశైలం మల్లన్న దర్శించుకుని అదే రోజు తెలుగు ప్రయాణం అయ్యే వెసులుబాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నారని పలువురు హర్షం ప్రకటిస్తున్నారు. మన్ననూరు గ్రామం పాతాళగంగ వరకు దాదాపు 55 కిలో



మీటర్ల మేర భారీ వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగింది...? దాదాపు ఈ వంతెన నిర్మాణానికి రూ. 7000 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ వంతెన నిర్మాణం చేపడితే నల్లమల్ల ప్రాంతానికి ఒక అద్భుతమైన కళ వస్తుందని ఆ ప్రాంతవాసులు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతం లో వందలాది జీవరాసులకు ఇక ముందు ఎలాం టి సంఘటనలు సంభవించబోవని అటవీశాఖ అధికారులు కూడా చెప్పుకొస్తున్నారు. ఈ మంత్రం అడవి జంతువుల కు ఎలాంటి హాని కలవకుండా ప్రయాణికులకు కూడా త్వరగా శ్రీశైలం మల్లన్న దర్శనం చేసుకునే విసురుబాటు ఉంటుంది. నల్ల మల్ల ఘాట్ రోడ్లో ప్రయాణించాలంటే వంకలు మలుపులు దాటుకుంటూ వాహనాలు నెమ్మదిగా వెళ్ళ వలసి వస్తుంది. ఈ వంతెన నిర్మాణం ఏర్పాటు చేస్తే వేగంతో పాటు నల్లమల్ల ప్రకృతి అందాలను ఆస్వాదించుకుంటూ పర్యాటకులు, భక్తులు శ్రీశైలం మల్లన్న చెంతకు చేరుకుంటారు. ఏదేమైనాప్పటికీ వంతెన నిర్మాణం పనులు కొనసాగినట్లయితే నల్ల మల్ల ప్రాంతానికి కొత్త కల సంతరించుకో బోతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు

- టోర్నమెంట్, సెలక్షన్..
- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ సెప్టెంబర్ 27:**

క్రీడలతోనే మానసిక సాగరకంగా ఉల్లాసంగా ఉంటారు.ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ విద్యార్థులను క్రీడారంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు సదుపాయాలు కల్పిస్తుంది మన్నారు. అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ జెడ్పి ఉన్నత పాఠశాల కు అదనపు గదుల నిర్మాణం కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది .అచ్చంపేట నియోజకవర్గం లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి యువకులందరూ కూడా ఈ యొక్క అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ఉపయోగించుకొని విద్యార్థులు నిరుద్యోగులు అందరు కూడా సదవకాశాన్ని ఉపయోగించుకోవాలి అన్నారు అదేవిధంగా నల్లమల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




సహకారంతో

అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నాం పైలెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలను తీసుకోవడం జరిగింది.త్వరలో అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియంను రాజీవ్ గాంధీ సడెన్ గా మారుస్తూ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రణాళికలు రూపొందించి ఏర్పాటు చేయబోతున్నానము. నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు వారిలో జ్ఞాపణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయంగా చేయడానికి ఎల్లవేళలా రుణపడి ఉంటున్నాం విద్యార్థులందరూ కూడా విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకొని నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.









## తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ శాఖ

# గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ

### ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ సెప్టెంబర్ 27:**
గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేసే సహాయలకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిని గ్రామాలకు ప్రజలందరికీ తాగునీరు వినియోగించుకునేలా సహాయకులు అందుబాటులో ఉండి పనిచేయాలి. ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపు సెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగు పరుస్తూ, ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ అధికారులు హేమలత, బలరాం గ్రామం మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోరాట యోధుడు

# కొండా లక్ష్మణ్ బాపూజీ

- తెలంగాణ శ్రీనివాసా చారి దంతోజు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**
స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తెలంగాణ శ్రీనివాస్ చారి దంతోజు బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాస చారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన తన ధ్యేయమని తెలంగాణ ప్రజల పక్షాన పోరాడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు సీతావైద్యం కిషోర్..

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-సెప్టెంబర్ 27:**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పఠాన్ చెరువు ఆర్టీసీ బస్టాండ్ ముందు కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు సీతా వైద్యం కిషోర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై, స్వాతంత్రపోరాటం నిజాం నిరంకుశత్వం పాలనలో నిరంతరం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు, అనంతరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిత జ్ఞానేశ్వర్ ఆయన చేసిన ఆశయాలను కొనియాడారు, వ్యక్తిగ భావించారు, ఈ సందర్భంగా సంఘం నాయకురాలు వీణా గీతా మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావి తరాలకు ఆదర్శనీయమన్నారు,తెలంగాణ సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి, మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలి, తెలంగాణ త్యాగశీలుల్లో ప్రథమంగా నిలిచే వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ముఖ్యలహాదారు సత్యనారాయణ అధ్యక్ష,కార్యదర్శులు చిత జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి వై,వెంకటరమణ, కోశాధికారి సగ్గం, సంగమేశ్,సభ్యులు మల్లేష్ ,మురలి పద్మచంద్రకాంత్,గిరి, ఏఎన్ రాందాస్, భోగ శ్రీశైలం, బాబు, శ్రీనివాసు విష్ణువర్ధన్, కండగట్ల వినోద్ , విజయ్ కుమార్, సూర్య నారాయణ,రమేష్,మహి నాయకులు వీణ గీత. రేవతి శరణ్య సువర్ణ మమతా సంధ్యారాణిలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం

# ఢీకొని కానిస్టేబుల్ మృతి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 27:**
గుర్తుతెలియని వాహనం ఢీకొని వరంగల్ జిల్లా మామునూర్ వద్ద గురువారం అర్ధరాత్రి కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మామునూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విజయేందర్ మామునూరు శివారులో రాత్రి పల్సర్ బండి, లేక టాక్టర్ వాహనం ఢీకొని మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి తొర్రూర్ పోలీస్ స్టేషన్ నుండి 12 గంటల ప్రాంతంలో వరంగల్ కు టూ వీలర్ పై వెళ్తున్న క్రమంలో మామునూరు చెరువుకట్ట దగ్గర గత రాత్రి ఒకటి పది నిమిషాలకు ఆగి ఉన్న ట్రాక్టర్ గాని, అక్కడ మరో పల్సర్ బండి ఉన్నదాన్ని గాని ఢీకొనడంతో అక్కడే పడి ఉన్న విజయేందర్ పరిస్థితి విషమంగా ఉండడంతో మామునూరు పోలీసులు కానిస్టేబుల్ విజయేందర్ ను మెడికవర్ హాస్పిటల్ కు తరలించి ట్రీట్మెంట్ అందిస్తుండగా మృతి చెందాడు.







## బస్తీల్లో మౌలిక సమస్యలు పరిష్కరిస్తాం..

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-(సెప్టెంబర్ 27):**
హఫీజ్ పేట్ 109 డివిజన్ లోని సాయినగర్ కాలనిలోని రోడ్ల విస్తరణ పనులు, యూ.జి.డి పనులు 109 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ పర్యవేక్షించడం జరిగింది అక్కడున్న సమస్యలను తెలుసుకుని సంబదిత అధికారులతో మాట్లాడి కాలని వాసుల సమస్యలు వారికి తెలియచేయడం జరిగింది. త్వరితగతిన సమస్యలు తీర్చుతాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు ,సంబంధిత అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# వెలికట్టే పాఠశాల పిల్లలకు క్రీడా సామాగ్రి, నోట్ బుక్స్ పంపిణీ




**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 27**
లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆర్ శ్రీదేవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు క్రీడా సామాగ్రి, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎఫ్ఎంసి ఆర్ వెంకన్న, జెడ్ సి శ్రీదేవి, దామెర సురేష్, క్లబ్ జనరల్ సెక్రటరీ రమేష్, కోశాధికారి బోనగిరి శంకర్, పాఠశాల హెడ్మాస్టర్ ఉప్పల ఉమాదేవి, తదితర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.





# బస్తీ దావఖానలకు డాక్టర్లు రారా..?



## విజయేందర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 27:**

పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న విజేందర్ గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మృతుడి స్వగ్రామం వరంగల్ జిల్లా చింతనెక్కొండ గ్రామానికి వెళ్లి మృతుడు కానిస్టే బుల్ విజయేందర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## సురేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి ప్రతినిధి సత్యం రావు

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-(సెప్టెంబర్ 27):**

మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ అకాల మరణం మరువకముందే వారి తల్లి పరమపదించడం చాలా భాదాకరం ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు , నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని , సురేష్ నాయక్ సోదరుడు మాధాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్ లను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం రావు మాట్లాడుతూ వారి కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని, తన సహకారం ఎల్లప్పుడూ వారి కుటుంబానికి ఉంటుందని తెలియచేసారు. పార్టీ పెద్దలతో మాట్లాడి తగిన న్యాయం జరిగేట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారితో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నడిమింటి కృష్ణ, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, అసిఫ్ పటేల్, థౌసీఫ్, దుర్గేష్, ప్రభాకర్, మైనార్టీ జిల్లా నాయకులు ఖాజా పాషా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రమాదేవి, లక్ష్మి సోమరాజు, మనెమ్మ పాల్గొని వారికి ఘన నివాళు లు అర్పించారు.

- ప్రజల ఆరోగ్యంపై పట్టింపు లేదా..
- బస్తీ దావఖానాలో వైద్యం కరువు
- డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడుతున్న పేద ప్రజలు .
- పట్టించుకోని బస్తీ దవాఖాన.. వైద్యులు
- పేదల ఇండ్ల కూల్చివేతల.. మీద ఉన్న దృష్టి.
- పేద ప్రజల ఆరోగ్యం.. మీద లేదా?





**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

చిలుక నగర్ డివిజన్ బస్తీ దావఖానలో వైద్య పరీక్షలు జరగడంలేదని డాక్టర్లు అందుబాటులో లేరని .. స్థానికులు బిజెపి చిలుకాన గర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లా రు. వెంటనే స్పందించిన గోనె శ్రీకాంత్ చిల్కానగర్ మరియు బీరప్ప గడ్డలోని ఉన్న బస్తీ దావఖానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ.. బస్తీ దావఖాన లో ఒక డాక్టర్,ఒక నర్సు ,ఒక సపోర్ట్ నర్స్ ముగ్గురు సిబ్బంది అందుబాటులో ఉండాలి. కానీ ఒకచోట నర్సు, మరొకచోట సపోర్ట్ నర్సు మాత్రమే అందుబాటులో ఉన్నారని. డాక్టర్లు ఒక్కరు కూడా లేరని ఆయన తెలిపారు. వైద్య పరీక్షలు జరగడంలేదని సరిపడా మందులు కూడా లేవని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రాణాంతకమైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్న క్లిష్ట పరిస్థితులలో బస్తీ దావఖానలో డాక్టర్లు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. పేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి పేద ప్రజల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న దృష్టి.. పేద ప్రజల ఆరోగ్యం మీద లేదా.. ఆయన మండిపడ్డారు. బస్తీ దవాఖానకు డాక్టర్లు రారా.. పేద ప్రజల ఆరోగ్యం పై పట్టింపు..లేదా అని ఆయన అన్నారు. బస్తీ దవాఖాన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు దత్త సాయి, రాచకొండ శివకుమార్, పోలోజు శ్రీనివాస చారి, పెరుమాళ్ శివ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.









## బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ, ఆర్థిక సాయం..

**పాలకుర్తి, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-సెప్టెంబర్ 27:**

పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను, శాతాపురం, జె తొర్రూరు, గూడూరు, ముత్తారం, మల్లంపల్లి, దాసుగుడేం, వావిలాల, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంట.. బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, గ్రామపార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.







## టీజీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ఎఫ్ ఏసి ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన గండి ఉపేందర్ రావు


**మహబూబాబాద్, ఫోకస్ న్యూస్-సెప్టెంబర్ 27:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శివారు అనంతారం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ రావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టడం తనకెంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ పురోగతికి తన వంతు కృషి చేస్తానని గండి ఉపేందర్ రావు చెప్పారు.

## సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబానికి చేయూత

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, సెప్టెంబర్ 27:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జిలుకర శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 100 కేజీల బియ్యం తో పాటు ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ మండల యువజన నాయకులు పసులాది ప్రశాంత్,పాలకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ కొండ శ్రీను వారి స్నేహితులు ఏభూషి రవళి,దామెర ఊర్మిళ, బుర్ర భరత్ ,బక్క అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో దేవన్న, వంగాల సుధాకర్,కోతి సుధాకర్ పాల్గొన్నారు.









# ఘనంగా శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

**పాలకుర్తి, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు -సెప్టెంబర్ 27:**

పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో 109 వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. పాలకుర్తి పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌరస్తా శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పద్మశాలి ముద్దు బిడ్డ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రథమ నాయకుడు బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పద్మశాలి కుటుంబ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, విగ్రహ కమిటీ బాధ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



# మహానీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్) -సెప్టెంబర్ 27:**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు.బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయనను కాంగ్రెస్ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు భూసాని రాము, నర్మాటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,కందాడి అచ్చిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,గంజి దేవేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,బిక్షం గౌడ్,బూర్గుల ప్రశాంతి,లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, అభిరామ్ నాయక్,శీలం హరిత,సురేందర్, శ్రీనివాస్, రమేష్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం

## - గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి-సెప్టెంబర్ 27:**



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం రోజు డి.ఈ విశాలాక్షి ,కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సూచన చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్‌లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా మన్నారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీ.సీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ విశాలాక్షి,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి, మురుగ, పల్లపు చంద్రమౌళి, నరసింహ ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 27:**

61 ఏళ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు త్వరితగతిన నియామకాలు చెయ్యాలని కోరుతూ శుక్రవారం తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్ కు వీఆర్ఏల వారసులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య వారసత్వ నియమాకాల కోసం మంది 61 ఏళ్లు పైబడిన వారి వారసులకు ఉద్యోగాల నియామకాల కోసం జీవో జారీ చేసింది కానీ నియామక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో వారి యొక్క పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆయన వ్యక్తం చేశారు. జీవో వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏలు 265 మంది, అలాగే వారి వారసులు 25 మంది మరణించారని తెలిపారు, గత 14 నెలలుగా 20555 మంది వీఆర్ఏలు చేయవలసిన విధులను కేవలం 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్ కుమార్ ఈ ప్రశాంత్, యాకన్న, మురళి, మాసమ్, మల్లయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

